01ATP27FF_01ATP27FF.qxd 27-07-2023 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 28 జూలై 2023 పేజీలు : 04

### జగనన్న విదేశీ విద్యాదీవెన క్రింద

# సత్యసాయి జిల్లాలో రూ.44.36 లక్షలు పంపిణీ



ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 27, ప్రభాతవార్త ప్రతినిధి:**
శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులకు జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ద్వారా రూ.44,36,627లు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలియజేశారు. గురువారం పుట్టపర్తికలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు



మెగా చెక్‌ను పంపిణీ చేస్తున్న శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

రూ.1.25 కోట్ల వరకు ఇతర విద్యార్థులకు ఒక కోటి రూపాయల వరకు 100 శాతం ఫీజు అందిస్తూ బటన్ నొక్కి ఆ మొత్తాలను లబ్ధిదారుల ఖాతాలలోకి జమచేసే కార్యక్రమాన్ని కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఎ.వి.రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిటిడబ్ల్యూ మోహన్‌రాం, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి నిర్మలజ్యోతి, ఎఎస్‌డబ్ల్యూ శ్రీరాములు, విద్యార్థినీ విద్యార్థులతో కలసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం కలెక్టర్ లబ్ధిదారులకు ఇందుకు సంబంధించి మెగా చెక్‌ను పంపిణీ చేశారు.

# జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ప్రారంభం

**- వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీచరణ్ - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



విద్యాదీవెన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



విద్యాదీవెన చెక్కును అందిస్తున్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, జూలై 27 ప్రభాతవార్త**
పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన ప్రతి విద్యార్థికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక సహాయం అందిస్తున్నారని మంత్రి ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీచరణ్, కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం కింద అర్హులైన 5 మంది విద్యార్థులకు సంబంధించి 71,29,055 రూపాయలు లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ అయిందన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులకు 1.26 కోట్ల వరకు ఇతర, విద్యార్థులకు కోటి వరకు వంద శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తూ జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద అర్హులైన విద్యార్థులకు సంబంధించి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారన్నారు. అనంతపురం కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమశాఖా మంత్రి ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ హరిత, రాష్ట్ర శాలివాహన కుమ్మరి కార్పోరేషన్ ఛైర్మన్ మండెపూడి పురుషోత్తం, సోషల్ వెల్ఫేర్ నోడల్ ఆఫీసర్ మధుసూదన్‌రావు, బిసి కార్పోరేషన్ డిడి కుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఒ అన్నాదొర, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని అమలు చేయడం పట్ల విద్యార్థుల తరుపున జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం కింద లబ్ది పొందిన విద్యార్థిని కె.శ్రీప్రియ తల్లిదండ్రులు ఉమామహేశ్వరి, శ్రీనివాసులు (పామిడి మండలం)



జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం లబ్దిదారుడు చిన్న కందుకూరి సునీల్‌రాజా అమీన్ (హరబ్ చర్చి, గుత్తి ఆర్‌ఎస్)

# సాగునీటి ప్రాజెక్టులలో చంద్రబాబు చిత్తశుద్ధి శూన్యం

- అనంతకు కృష్ణ జలాలు తెచ్చిన ఘనత మహానేత వైఎస్‌ఆర్‌దే..
- నాడెందుకు ప్రాజెక్టులను పట్టించుకోలేదు చంద్రబాబు
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపునరం సిటీ, జులై 27 ప్రభాతవార్త**
సాగునీటి ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి శూన్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని 11వ డివిజన్‌లో గురువారం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈస ందర్భంగా లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబునాయుడుకి ప్రాజెక్టులు గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఏనాడు సాగునీటి ప్రాజెక్టులను చేపట్టి ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన చేయలేదని విమర్శించారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని, వెనుకబడిన అనంతపురం జిల్లాకు కృష్ణ జలాలు అందాయి అంటే అది మహానేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి చలువ మాత్రమేనని గుర్తు చేశారు. అంతేకాకుండా చంద్రబాబునాయుడు హంద్రీనీవాను కేవలం తాగునీటి అవసరాలకు మార్చి రైతులకు ద్రోహం చేశారన్నారు. కేవలం రైతులను మోసగించేందుకే చంద్రబాబునాయుడు మరోమారు ప్రయత్నాలు చేస్తున్నారని రైతులెవరూ చంద్రబాబును విశ్వశించే పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ రాగేపరుశురామ్, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్, జెసిఎస్ కన్వీనర్ లక్ష్మిన్న, కార్పోరేటర్లు రామాంజులమ్మ, దేవి, బాబా ఫకృద్దీన్, కమల్‌భూషణ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్‌తోపాటు పలువురు నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కడప ఉక్కు రాయలసీమ ప్రజల హక్కు

- కేంద్రం మోసాన్ని సీమ సహించదు

**అనంతపురం, జులై 27 ప్రభాతవార్త బ్యూరో**
మొన్న పార్లమెంటులో కడపలో ఉక్కు పరిశ్రమ వీలు కాదని కేంద్ర ప్రభుత్వం చేసిన ఏక పక్ష ప్రకటనను ఉపసంహరించు కోవాలని రాయలసీమ అభివృద్ధి వేదిక డిమాండ్ చేస్తోందని రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాటా ్లడుతూ.. రాష్ట్ర విభజన సమయంలో రాయలసీమకు ఇచ్చిన హామీలకు కేంద్ర ప్రభుత్వం పదేపదే తూర్పు పొడుస్తున్నది. చట్టబద్దంగా ఇచ్చిన హామీలను ఉల్లంఘించడం రాయల సీమ ప్రజల పట్ల కేంద్రం చేస్తున్న నేరం అని అభివృద్ధి వేదిక భావిస్తోందన్నారు. పార్లమెంటు, రాజకీయ పార్టీలు కలసి తెలుగు ప్రజలకు ఉమ్మడిగా ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చకపోవడం కేంద్ర ప్రభుత్వపు రాజకీయ అవకాశవాదానికి, మోసపూరిత విధానాలకు అద్దం పడుతున్నది. కడపలో ఉక్కు పరిశ్రమ రాయలసీమ ప్రజల హక్కు, రాయలసీమ భవిష్యత్ పారిశ్రామికీకరణకు అదొక అవసరం. దాన్ని కాదనే వారు ఎవరికైనా, రాయలసీమ ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. సాంకేతిక అంశాల మాటున, రాయలసీమను మోసం చేయాలని చూస్తే, అందుకు తగిన మూల్యంచెల్లించడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నాను. విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రప్రభు త్వానికి నిర్దేశి ంచిన బాధ్యతలను, ఎటువంటి మినహాయింపులు లేకుండా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను, రాష్ట్ర ప్రభుత్వం, విభజన హామీలు అమలుకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.



గేయానంద్

# సామూహిక ఆత్మహత్యలే మాకు శరణ్యం

- మీడియాతో తల్లీకూతుళ్ల కన్నీటిపర్యంతం



ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న తల్లీకూతుళ్లు

**హిందూపురం, జూలై 27 ప్రభాతవార్త**
మేము నివసిస్తున్న ఇంటిని తాము కొన్నామని చెబుతూ ఖాళీ చేయాలని తమకు కోర్టు ఉత్తర్వులు వచ్చాయని చెబుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తమకు ఎవరూ అండగా లేనందున సామూహిక ఆత్మహత్యలే శరణ్యమని తల్లీ, ముగ్గురు కుమార్తెలు కన్నీటిపర్యంతమయ్యారు. ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి సుభాష్‌నగర్‌లో వీరు నివసిస్తున్నారు. తల్లి లక్ష్మీదేవమ్మ అవివాహితులైన భాగ్యలక్ష్మి, భారతి, మంజుల విలేకరులతో మాట్లాడుతూ తమకు ఎలాంటి ఆస్తులు లేవని సొంత ఇంటిలో వుంటూ కూలి పనితో జీవిస్తున్నామన్నారు. ఇళ్లు ఖాళీ చేస్తే మేమంతా రోడ్డున పడతామని అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. తమ తాత వెంకటరాముడు గతంలో ధర్మవరంకు చెందిన మాధ వరెడ్డికి ఇళ్లు విక్రయించినట్లు పత్రాలు సృష్టించారన్నారు. ఇతనికి స్థానికుడైన పూజారి సుబ్బరాయుడు, అతని అన్న, స్థానిక ఒన్‌టౌన్ స్టేషన్‌లో హెడ్‌కా నిస్టేబుల్ శ్రీరామిరెడ్డి కలిసి తమపై బెదిరింపులకు దిగుతున్నారని కోర్టు ఉత్తర్వులు వున్నాయని ఒత్తిడి తెస్తున్నారన్నారు. కోర్టు తీర్పును తాము గౌరవిస్తామని అయితే కోట్ల విలువ చేసే ఆస్తిని లక్షలకు ఎలా కొంటారని ఇదంతా అపద్దాలన్నారు. వాస్తవానికి ఈ ఇంటిని తమ తాత విక్రయించలేదని ఇంటిలో వున్న రికార్డులను మాయం చేసి తాత వాళ్లకు అమ్మినట్లు కట్టుకథలు సృష్టించారన్నారు. కొంతకాలం క్రితం తన భర్త కూడా ఆత్మహత్య చేసుకున్నాడని తమకు ఎలాంటి దిక్కులేదని లక్ష్మీదేవమ్మ విలపించింది. ఇంటిని తాము వదులుకోమని ఇదేవిధంగా బెదిరింపులు చేస్తే సామూహిక ఆత్మహత్యలే శరణ్యమని వారు పేర్కొన్నారు.

### 'మున్సిపల్' వర్కర్స్ తలపెట్టిన

# ముట్టడి విజయవంతం

**- మధ్యాహ్నం వరకు విధులకు నోచుకోని నగరపాలక సంస్థ - పలువురు నేతలు అరెస్ట్**



ముట్టిడిలో పాల్గొన్న కార్మికులు

**అనంతపురం, జూలై 27 ప్రభాతవార్త**
రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగ కార్మికులు చేపట్టిన నగరపాలక సంస్థ కార్యాలయం ముట్టడి విజయవంతంగా ముగిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కార్యాలయంకు తాళాలు వేసి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ కార్యాలయంలో విధులకు ఎవ్వరినీ లోపలికి పోకుండా అడ్డుకున్నారు. దీంతో పలువురు సిఐటియు నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మిక (సిఐటియు అనుబంధం) నగర అధ్యక్షుడు బండారు ఎర్రిస్వామి అధ్యక్షతన చేపట్టిన ఈ ముట్టడి కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు ఏటిఎం నాగరాజు తదితరులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతిపక్ష హోదాలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల ్ప యాత్రలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని శాంతియుతంగా గత నాలుగేళ్లుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టి వినతిపత్రాలు అందజేసినా ఫలితంలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో కార్మికులు ప్రాణాలకు తెగించి ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఆయా కుటుంబాలకు మౌళిక సదుపాయాలను కల్పించిన విషయం ప్రజలకు,పాలకులకు తెలిసిన విషయమేనన్నారు. ఆ సమయంలో కార్మికులు దేవుళ్లని, కాళ్లకు మొక్కడం వంటి పొగడ్తలతో ప్రజాప్రతినిధులు మురచెత్తి పబ్బం గడుపుకున్నారే తప్పా వారి కుటుంబ భద్రతను పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కార్మికులను వివిధ రూపాల్లో వినియోగించుకుంటున్నారని, అదేవిధంగా వీధిలైట్లు ఏర్పాటులో కూడా పలువురు కార్మికులు ప్రమాదాలకు గురౌతున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం, క్లాప్‌ప్రోగ్రాం ద్వారా చెత్తను తరలించే వాహన డ్రైవర్లకు కనీస వేతనం ఇవ్వడంలేదని, హెల్త్ అలవెన్స్‌లు, పిఎఫ్‌తోపాటు కార్మికుల పనిముట్లు, భద్రత దృష్ట్యా అందజేయాల్సిన గ్లౌజులు కూడా సక్రమంగా ఇవ్వని దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని లేకుంటే ఆగస్టు 7న కలెక్టరు కార్యాలయంను ముట్టడి చేపడతామని వారు హెచ్చరించారు. పెద్ద సంఖ్యంలో కార్మికులు హాజరై కార్యాలయంకు తాళాలు వేసి ఆందోళన చేపట్టినా అధికారులు గాని, ప్రజాప్రతినిధులు హాజరై కనీసం సానుభూతి కూడా వ్యక్తం చేయకపోవడం దారుణమన్నారు. ఈ క్రమంలో ఆందోళన కారులను పలువురు డిఎస్పీ ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో పలువురు సిఐలు, ఎస్‌ఐలతో పాటు పోలీసు సిబ్బంది హాజరై ఆందోళనకారులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఒకటవ నగర కార్యదర్శ రామిరెడ్డి, సిఐటియు ఒకటి, రెండవ నగర కమిటి ప్రధాన కార్యదర్శులు వెంకటనారాయణ, ముత్తుజా, మున్సిపల్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి సాకే తిరుమలేష్,ఇంజనీరింగ్ విభాగం నాయకులు ఓబులపతి, మురళి, రాయుడు, పోతులయ్య, మల్లికార్జున, సూర్యనారాయణ, లోకేష్ లక్ష్మయ్య, కాంతమ్మ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ ముట్టడి కార్యక్రమానికి భగత్‌సింగ్ ఆటో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్టీర్ శ్రీనివాసులు, ఆజాం, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్‌లు సంఘీభావం తెలియజేసి కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు తాము మద్ధతు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య విభాగం రెగ్యులర్, ఔట్‌సోర్సి ంగ్, ఇంజనీరింగ్, స్ట్రీట్‌లైటింగ్, వాటర్‌వర్క్స్, ఆఫీస్‌స్టాఫ్,డ్రైవర్లు,బోర్‌వెల్ ఆపరేటర్లు, వాల్వ్ ఆపరేటర్లు దాదాపు 600 మంది పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణంను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

# తాడిపత్రిలో రాజకీయ హైటెన్షన్

- పోలీసుల చొరవతో సద్దుమనిగిన సమస్య
- దీక్షను విరమించిన జె.సి ప్రభాకర్‌రెడ్డి



మున్సిపల్ కార్యాలయం ఎదుట పోలీసు బందోబస్తు

**తాడిపత్రిఅర్బన్, జూలై 27 ప్రభాతవార్త**
తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో కొన్ని రోజుల నుండి టిడిపి కౌన్సిలర్లు ధర్నా నిర్వహిస్తున్నారు. బుధవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి టిడిపి కౌన్సిలర్లు ధర్నాలో పాల్గొని రాత్రి అక్కడే బస చేయడంతో హైటెన్షన్ వాతావరణం ఏర్పడింది. గురువారం టిడిపి కౌన్సిలర్లు మున్సిపల్ కమీషనర్ అడ్డుపడడంతో సమస్య మొదలైంది. అదే సమయానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి రావడంతో హైటెన్షన్ వాతావరణం ఏర్పడింది. సమస్య తలెత్తుతుందని గ్రహించిన పోలీసు అధికారులు అటువైపు వైసిపి కార్యకర్తలు, ఇటువైపు టిడిపి కార్యకర్తలను బయటకు పంపించారు. మున్సిపల్‌చైర్మన్, మున్సిపల్ కమీషనర్ మధ్య కారణాలు కనుగొన్న పోలీసు అధికారులు జె.సి ప్రభాకర్‌రెడ్డితో మాట్లాడి సమస్య పరిష్కరించారు. పోలీసు అధికారులు మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడుతూ ఎన్ని రోజుల్లోపు సమస్యలు పరిష్కరిస్తారని అడగడంతో 8 రోజుల్లోపు సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ కమీషనర్ పోలీసుల సమక్షంలో జె.సి ప్రభాకర్‌రెడ్డితో చెప్పడంతో జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీసుల సమక్షంలో దీక్షను విరమింపచేశారు. దీంతో సమస్య సద్దుమనిగింది.



సమస్య పరిష్కారం కావడంతో బయటకు వెళుతున్న మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

04ATP27_04ATP27.qxd 27-07-2023 PM 11:04 Page 1



# రీ సర్వే వేగవంతం చేయాలి

## - కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి


మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూలై 27 ప్రభాతవార్త

విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి గురువారం వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం, రీ సర్వే, మ్యుటేషన్స్, తదితర అంశాలపై కలెక్టర్‌లు, జాయింట్ కలెక్టర్లతో సిసిఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఆర్‌ఒ గాయత్రిదేవి, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందులో 18 గ్రామాల్లో ఫైనల్ ఆర్ఒఆర్ పూర్తి కావడం జరిగిందని, 39 గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్ ప్రక్రియ చేపట్టగా, ఇప్పటి వరకు 36 గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్ పూర్తి కావడం జరిగిందని, మరో 3 గ్రామాల్లో కూడా ఈ వారంలోపు గ్రౌండ్ టు థింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. నాలుగు గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, మిగిలిన గ్రామాల్లో కూడా త్వరితగతిన 13వ నోటిఫికేషన్ విడుదలకు చర్యలు చేపట్టాలన్నారు. ఫైనల్ ఆర్ఒఆర్ ప్రక్రియలో భాగంగా వచ్చే నెల 4తేదీకి రెండు గ్రామాల్లో, 8వతేదీకి మరో రెండు గ్రామాల్లో పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ 11 గ్రామాల్లో పూర్తి కావడం జరుగగా మిగిలిన గ్రామాల్లో కూడా స్టోన్‌ప్లాంటేషన్ ప్రక్రియను వేగంగా చేపట్టాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్సు ఏడి రూప్లనాయక్, తహశీల్దార్ వాణి, తదితరులు పాల్గొన్నారు.

# కులం మతం వర్గం తేడా లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి


ఎంఎల్ఏకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

తలుపుల,జులై 27,ప్రభాతవార్తః

కులం మతం వర్గం తేడా లేకుండా అర్హతే ప్రామానికంగా సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి తెలిపారు.గడప గడపకు కార్యక్రమంలో బాగంగా ఈదులకుంట్లపల్లి పంచాయితి పరిదిలోని కొవ్వూరివాండ్లపల్లి,రాసేపల్లి, చెరువుమరవపల్లి, చంద్రా నాయక్ తాండా,బూపతివారిపల్లి గ్రామాలలో నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యేకి పూలమాలలతో,మంగళమారతులతో నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి గడప తొక్కుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందచేస్తూ పథకాల గురించి అడిగి తెలుసుకొన్నారు.మన ముఖ్యమంత్రి తన సుదీర్ఘమైన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 99శాతం హామీలను నేరవేర్చారన్నారు.తాము చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విదంగా లబ్ది చేకూరుతున్నాయో తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే అక్కడిక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల న్నారు .కొంతమంది ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్ళగా వెంటనే అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు,ప్రభుత్వానికి సంభందాలు నెలకొల్పి జనరంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథ కాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరవేసు న్నామన్నారు. ముఖ్యంగా పేదరికాన్ని దూరం చేసేందుకే ముఖ్య మంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎన్నో మేనిపెస్టో లను పెట్టి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు .జగన్‌మో హన్‌రెడ్డిని కించ పరచాలన్న ఉద్దేశంతో బురద జల్లే కార్యక్రమం చేపట్టిందన్నారు.ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలోఎంపిపి రఫినాయక్,సర్ప ంచులు శ్రీరామి రెడ్డి,షేక్షావలి, పెద్దినాయుడు, మల్లి,మాజీ సర్పంచులు పురుషో త్తంరెడ్డి,ఫయాజ్ అహమ్మద్,మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ కుల శేఖర్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, దేవేంద్ర,టీచర్ టోపి రమణ,గోపాల్‌రెడ్డి మౌళా, క్రిష్ణారెడ్డి, లోకనాథరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు తహశి ల్దార్ శ్రీదర్,ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు,ఏ,ఓ షాదా బ్, ఈఏ ఆర్‌డి శకుంతల వివిదశాఖల అదికారులు పాల్గొన్నారు.

# అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

## - పేదల సంక్షేమం ఆలోచిస్తున్న ఏకైక ప్రభుత్వం మాది - గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

పెనుకొండ, జులై 27 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ తెలిపారు. పేదలకు మంచి చేయాలని ఆలోచిస్తున్న ఏకక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారంపట్టణంలోని 6, 7 వార్డుల పరిధిలోని దర్గాపేట్ సొదానగర్ వీధుల్లో ఎమ్మెల్యే నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్‌తో కలిసి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచాయని, ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి అందించని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలను జగన్‌మో హన్‌రెడ్డి అంది స్తున్నారని చెప్పారు. పిల్లల ఉజ్వల భవిష్యత్ గురించి ఆలోచిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని చెప్పారు. నాలుగేళ్లలో ఏకంగా రూ.3 లక్షల కోట్లను సంక్షేమం కోసం వెచ్చించామని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులూ చేస్తున్నామన్నారు. విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు చె ప్పారు. అర్హత ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు అంద కపోతే సాంకేతిక సమస్యలను తొలగించి న్యాయం జరిగేలా చేస్తున్నామని అన్నారు. సీఎం జగన్‌కు ప్రజల్లో ఆదరణ పెరుగుతుండటంతో టిడిపి, బి జెపి, జనసేన పార్టీలు కుట్రలు చేస్తున్నాయని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణ భార్గ వ్, ఎం పిడిఓ శివ శంకరప్ప, వైస్ చైర్మన్‌సునీల్‌కుమార్, పట్టణ కన్వీ నర్ నరసింహులు, నాయకులు వైశాలి జయప్ప, రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రఘునాథరెడ్డి, బాబు, శ్రీరాములు, సద్దాం, తయ్యూబ్, వెంకటేష్ నాయక్, ఫరీద్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు, గృహసారధులు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా ఆడబిడ్డ పట్టా పొందడం ఆనందంగా ఉంది

## - సాకేభారతి ఎందరికో స్ఫూర్తి - మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్


సాకే భారతిని సన్మానిస్తున్న సాకే శైలజానాథ్

శింగనమల, జులై 27 ప్రభాతవార్త

రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి సాధించి డాక్టరేట్ పొందిన మా ఆడబిడ్డ పట్టా పొందడం ఆనందంగా ఉందని మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. ఆయన గురువారం నాగలగుడ్డం గ్రామానికి విచ్చేసి సాకే భారతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరికంతో పోరాడి పిహెచ్‌డి సాధించిన సాకే భారతి నేడు ఎందరికో స్ఫూర్తి అని ఆమె చదువుకు అండగా నిలిచిన భర్త శివప్రసాద్‌ను ఆయన అభినందించారు. భవిష్యత్తులో సాకే భారతికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ నాయకులు పూల ప్రసాద్, రామ్‌చరణ్ యాదవ్, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, బండి రామాంజినేయులు, అంజి, ఓబి రెడ్డి, నాగభూషణ నాయుడు, వెంకట రాముడు, మునుస్వా మి, నారాయణస్వామి, రాములు, నగేష్, దీపు, రామకృష్ణ, బాబా ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేయండి

## - పార్టీ కేడర్‌కు నిర్దేశం చేసిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి


మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, జులై 27 ప్రభాతవార్త

ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేయాలని పార్టీ కేడర్‌కు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి దిశ నర్దేశం చేశారు. గురువారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లతో, క్లస్టర్ వారిగా ఉదయం నుంచి సాయంత్రం వరకు సమావేశాలు నిర్వహించారు. గురువారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లతో, క్లస్టర్ వారీగా ఉదయం నుంచి సాయంత్రం వరకు సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడే వారికి పార్టీలో పదవులు దక్కుతాయని, ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. నగరంలో దొంగ ఓట్లను భారీగా మార్చారని, ప్రతి ఇంటి ఓట్లను తనిఖీ చేయాలని, అలాగే కొత్త ఓట్ల నమోదు ప్రక్రియ చురుకుగా చేపట్టాలని సూచించారు. కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించుకుంటానని, వారికి పార్టీలో సమున్నత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ జెండా ఎగురవేద్దామని, ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని సిద్దంగా ఉండాలని సూచిం చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

# పక్కాగా ఇంటింటి సర్వే - డిఆర్‌ఓ కొండయ్య


మాట్లాడుతున్న డిఆర్‌ఓ కొండయ్య


హాజరైన వివిధ శాఖల అధికారులు

పుట్టపర్తిరూరల్, జులై 27, ప్రభాతవార్త

స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024కు సంబం ధించి ఇంటింటి సర్వేను పక్కాగా చేపడుతున్నట్లు శ్రీసత్య సాయి జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో వివిధ రాజకీయ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ, ఈ నెల 21 నుండి ఇంటింటి సర్వే షెడ్యూల్ ప్రకారం బిఎల్‌ఓలు పక్కాగా చేపడుతున్నారన్నారు. ఇంటింటి సర్వేను సకాలంలో పూర్తి చేయాలని, బిఎల్‌ఓలు ఇంటింటికి వెళుతున్నారా? లేదా? పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిఎల్‌ఓలతో పాటు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లు కూడా ఈ సర్వేలో పాల్గొనవచ్చని, ఇందు కోసం రాజకీయ పార్టీ నాయకులు పూర్తి స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉంటే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ఆగస్టు 1వ తేది నుండి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఓటు హక్కు నమోదుపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చేర్పులు, మార్పులు, తొలగింపులపై రాజకీయ పార్టీలు క్షుణ్ణంగా పరిశీలిం చాలని, సిఇసి యాక్టివిటిలను పకడ్బందీగా పాటించాల న్నారు. ఈ కార్యక్ర మంలో ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రతినిధి ఎస్.అల్లాబకష్, బిఎస్‌పి సుబ్బరాయుడు, బిజెపి ఎస్.ఓబులేసు, సిపిఐ ఇంతియాజ్, టిడిపి కె.విజయ్‌కుమార్, వైఎస్ఆర్‌సిపి రంగారెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యాడికి పోలీసుస్టేషన్‌ను సందర్శించిన ఎస్‌పి


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి



పాత పోలీసుస్టేషన్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు

యాడికి, జూలై 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఫ్యాక్షన్ గ్రామాల్లో శాంతిభద్రతలను సంర క్షించేందుకు వివిధ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు గ్రామస్తులు కూడా తమకు సహకరించాలని ఆయ న కోరారు. మట్కా, పేకాట తదితర అసాంఘిక కార్యక లాపాలను ఉక్కుపాదంతో అణగదొక్కుతామన్నా రు. ఈ సందర్భంగా పాత పోలీసుస్టేషన్ ప్రాంతాన్ని పరిశీలిం చారు. సిఐ కార్యాలయాన్ని సందర్శించి ఖాళీ ప్రదేశములో కంచె ఏర్పాటు చేసుకో వాల్సిందిగా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి గంగయ్య, సిఐ శంకర్‌రెడ్డి, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

# 44వ డివిజన్‌లో మహాశక్తి కార్యక్రమం


మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలుగు మహిళలు

అనంతపురం అర్బన్, జులై 27 ప్రభాతవార్త

నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు అనిత ఆదేశాను సారం స్థానిక మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి సూచనల మేరకు గురువారం 44వ డివిజన్‌లో మహాశక్తి కార్యక్రమం తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూ రాష్ట్రం అభివృద్ది జరగాలంటే చంద్రబాబునాయుడు తిరిగి సీఎం కావాలని, మహిళలకు రక్షణ మన తెలుగుదేశం ప్రభుత్వానికే సాధ్యమని మహిళల కోసం మంచి మేనిఫెస్టో అనేది ప్రవేశపెట్టారని మహిళలు కొనియాడుతున్నారు. రానున్న ఎలక్షన్స్‌లో చంద్రబాబునాయుడుని గెలిపించుకుంటామని, స్థానిక మాజీ ఎమ్మెల్యేని తిరిగి గెలిపించుకుంటామని మాట ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి హసీనా, నగర మహిళ అధ్యక్షురాలు విజయశ్రీ, పార్లమెంట్ అధ్యక్షురాలు రమాదేవి, మహేశ్వరి, వెంకటలక్ష్మి, వరాలు, కవిత, రాములమ్మ, వన్నూరు, మహేష్, మూర్తి, చౌదయ్య, మనిరవి, నాగరాజ్, శీన తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే స్థాయి కొగటం విజయభాస్కర్‌రెడ్డికి లేదు

## - నగరంలో అభివృద్ధి శూన్యం.. ఎక్కడ పనులు అక్కడే.. మీరు ఉద్దరించినది ఏందిలేదు.. పాచినోర్లు వేసుకుని మా పవన్‌కళ్యాణ్ తిట్టడం తప్ప - వాలెంటీర్లపై అంత ప్రేమ ఉంటే రూ.10000 వేతనం చేయాలి - రాష్ట్రంలో మహిళా సాధికారత ఎక్కడుందో చెప్పండి - జనసేన పార్టీ నేతలు



మాట్లాడుతున్న జనసేన పార్టీ నేతలు

అనంతపురం అర్బన్, జులై 27 ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే స్థాయి రెండవ డిప్యూటీ మేయర్ కొగటం విజ యభాస్కర్‌రెడ్డికి లేదని జనసేన నగర అధ్యక్షులు పొది లి బాబురావు, జిల్లా కార్యదర్శి జయమ్మ, నగర ప్రధాన కార్యదర్శి దరాజ్‌బాషా, నగర కార్యదర్శులు విశ్వనాథ్, జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పట్ల విజయభాస్కర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. వాలెంటీర్లలో కొందరు చేస్తున్న ఆకృత్యాలను ప్రశ్నిస్తే.. తమ ప్రభుత్వం మహిళల భద్రతలో విఫలమైన విషయాన్ని తట్టుకోలేక వాలెంటీర్లు అందరినీ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న వైసీపీ నాయకులకు వాలెంటీర్లపై అంత ప్రేమ ఉంటే వారికి వేతనంగా 10వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, మేదర వెంకటేష్, నగర కార్యదర్శులు మురళీ, వడ్డీ వెంకటేష్, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, మంజుల, నాయకులు చరణ్, రవి, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సాహిత్యోత్సవాల తెలుగు కథకు ప్రతినిధిగా డా.శాంతినారాయణ


డా.శాంతినారాయణ

అనంతపురం, జులై 27 ప్రభాతవార్త బ్యూరో

అంతర్జాతీయ సాహిత్యోత్సవాల తెలుగు కథకు ప్రతినిధిగా డా.శాంతినారాయణను ఆహ్వానించినట్లు ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. కేంద్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ 3 నుంచి 6 వరకు నాలుగు రోజులు ఉన్మే ష, అంతర్జాతీయ సాహిత్య ఉత్సవాలు నిర్వహిస్తోంది. ప్రపంచం నలుమూలల నుంచి 70 భాషలకు పైబడిన దేశ విదేశాల సాహిత్య వేత్తలైన సుప్రసిద్ధ కవులు, కథా నవలా రచయితలు, సాహిత్య విమర్శకులు, జానపద సాహిత్య కళాకారులు, గాయకులు, గొప్ప గొప్ప పాత్రికేయులు ఆహ్వాని తులుగా పాల్గొంటున్నారన్నారు. కొన్ని సమావేశాలకు వివిధ రాష్ట్రాల గవర్న ర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఆరు ఆడిటోరియమ్స్‌లో జరగబోయే ఈ సాహిత్యోత్సవాలలో 70-80 భాషలకు చెందిన వివిధ ప్రక్రియల ప్రతినిధులుగా సుమారు 1000 మంది సాహిత్య వేత్తలు పాల్గొంటు న్న ఈ ప్రపంచ ప్రసిద్ధి సాహిత్యోత్సవంలో తెలుగు కథకు ప్రతినిధిగా నేను పాల్గొంటున్నానని తెలియజేయడానికి సంతోషపడుతున్నానని, నేను నమ్ముకున్న నా అక్షరాలు నాకు ఈ మహత్తర అవకాశాన్ని గలిగించాయని గర్వపడుతునాన్నారు. ఈ ఉత్సవాలలో రాయలసీమ కరువు కాటకాల జీవన విషాదా నికి ప్రతిబింబమైన నా బతుకు బంతి కథను ప్రజెంట్ చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో సిఆర్‌పి ఉద్యోగుల రిక్వెస్ట్ బదిలీల షెడ్యూల్ విడుదల

అనంతపురం న్యూటౌన్, జులై 27 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పని చేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (సిఆర్‌పిల)లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫెర్ చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందని సమగ్ర శిక్ష దనపు పథక సమన్వయ కర్త ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున బదిలీ కోరువారు దరఖాస్తులను, జిల్లా కార్యాలయంలో నిర్ణీత గడువులోపు అందజేయాలని సూచించారు.

# దుకాణాలపై 14 కేసులు నమోదు


తనిఖీలు నిర్వహిస్తూ, తూకా లను కొలుస్తున్న అధికారులు

అనంతపురం న్యూటౌన్, జులై 27 ప్రభాతవార్త

ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు గత 2 రోజులుగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో బియ్యం, పప్పు దినుసులు, ఎరువుల దుకాణాలపై గుం , మామిళ్లపల్లి, ధర్మవరం, మడకశిర, హిందూపురం సికెపల్లి, పట్ట ణాల్లో బుధవారం, గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. తక్కువ తూకం ఉన్న బియ్యం బస్తాలపై, కందిపప్పు బస్తాలపై ఎరువుల బస్తాలపై అధిక ధరలకు అమ్ముతున్న ఎరువులపై మొత్తం 14 కేసులు నమోదు చేసి రూ.3.50 లక్షలు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. పెండింగ్ ఉన్న కేసులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఏసి సుధాకర్, ఇన్స్‌పెక్టర్‌లు జి.శంకర్, మహ్మద్ గౌస్, జి.శివశంకర్, టెక్నీకల్ అసిస్టెంట్ అక్రమ్, సిబ్బంది మహ్మద్ పాల్గొన్నారు.

